W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

16-6-2025





# అరకపట్టి... దుక్కి దున్ని

పంచె కట్టి.. రుమాలు చుట్టి..కర్ర చేతబట్టి.. అరకపట్టి.. దుక్కి దున్ని.. విత్తనాలు పెట్టిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుగా మారారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా వానాకాలం వ్యవసాయ సీజన్ పంటల సాగును మంత్రి ప్రారంభించారు.

03

05



## నీట్ ఫలితాల్లో ఖమ్మం డీఎంఏ ప్రభంజనం

వైద్య విద్యలో ప్రవేశం కొరకు ఎన్ టి ఏ నిర్వహించిన జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. డీఎంఏ కు చెందిన విద్యార్థిని తూము వెన్నెల జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి డాక్టర్స్ మెడికల్ అకాడమీ కీర్తి పథకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మం లోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి బాబు వివరాలు వెల్లడించారు.

06



## ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను చిలుకూరు గ్రామ ప్రజలు ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు యువనేత నిడమానూరు వంశీకృష్ణ దంపతులచే ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు కోట వెంకటకృష్ణ, , తదితరులు పాల్గొని భారీ కేకును కట్ చేసి భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలను నిర్వహించారు.



2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

# మార్గదర్శిగా నిలుస్తున్న కలెక్టర్

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో ఏడాది పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా..
- ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- 16వ తేదీ నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్పెషల్ స్టోరీ

04

భద్రాద్రి కొత్తగూడెం, మహా

# 15 రోజుల్లో ఎన్నికలు

- ఒడిదొడుకుల తీరానికి స్వస్తి ..!
- ఓటర్ల తలుపుదాటిన పల్లె రాజకీయాలు
- అర్హులైన రైతులకు రైతు భరోసా జమ
- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యత నాయకులదే
- ముందు ఎంపీటీసీలు
- ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు.
- మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం, మహా:** తెలంగాణ గ్రామీణ రాజకీయాల గుండె చప్పుడు మారనుంది. ఊపిరాడకుండా ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు వాస్తవానికి చేరువలోకి వచ్చాయి. అధికార పార్టీ వ్యూహకర్తలు సర్వం సిద్ధం చేసుకుంటుండగా ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటనలతో రాష్ట్ర రాజకీయాల్లో ఓ సెన్సేషన్ రేఖ లాగే ఆకస్మికంగా వెలుగులోకి వచ్చారు. "15 రోజుల్లో ఎన్నికలు" అంటూ చేసిన ప్రకటన, స్థానిక నాయకత్వాల్లో హడావుడి మోగించింది. ఇకపోతే ఎంపీటీసీ, జెడ్పీటీసీతో ప్రారంభమయ్యే ఈ 'చేసింగ్ గేమ్' మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల దాకా సాగనుంది. విషయంలోకి లోతుగా వెళితే మంత్రి చేసిన మరో కీలక ప్రకటన రైతు భరోసా, బోనస్ బహిరంగంగా ఖాతాల్లో పడతాయని హామీ రైతు కుటుంబాల్లో ఆనందం నింపిన మాట. ఇందులో అధికార యంత్రాంగం నుంచి గ్రామస్థాయి నాయకత్వం దాకా గట్టిగా స్పందించాల్సిన అవసరం ఉందన్న సంకేతం దాగుంది. అదే విధంగా... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని నాయకులపై నేరుగా బాధ్యత వేసిన మంత్రి మాటలు, అధికార పార్టీ కార్యకర్తల మానసిక స్థితిని కలవరపెట్టేలా ఉన్నాయి. "ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి... గెలిచే నాయకులను తక్షణమే సిద్ధం చేయాలి" ఇవే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా ఖమ్మం జిల్లాలో ఉన్న కూసుమంచి ప్రాంతంలో పార్టీ నేతలకు ఇచ్చిన వార్నింగ్ శబ్దాలు. ఇది ఒక సాధారణ నాయకుడి మాట కాదు అధికార కేబినెట్‌లోని కీలకమంత్రి నోటినుంచి వచ్చిన రాజకీయ యుద్ధబెల్లం! స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని తేల్చేశారు. జూన్ 16 న కేబినెట్‌లో తుది నిర్ణయం తీసుకుని, నెలాఖరులోపు నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. తొలి దశలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ తరువాత పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని చక్కటి వ్యూహరేఖలు ఖరారు చేశారు. ఇక ప్రతి గ్రామంలో నాయకులకు రాజకీయ పరీక్ష మొదలైంది. "గెలిచే అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తాం" అనే వ్యాఖ్య రాజకీయాలకు రొటీన్ అయినా, ఈసారి రిజర్వేషన్, సామాజిక సమీకరణాల ఆధారంగా నియంత్రిత టికెట్ పంపిణీ జరగనున్న సంకేతాలు స్పష్టంగా ఇచ్చారు. ఇది పార్టీలోని పలువురు ఆశావహుల ఆశలను చీల్చనుందనే వాదనతో పార్టీలో హాట్ టాపిక్ అయింది. ఇంకా ఎక్కువ దూకుడుగా మాట్లాడిన మంత్రి%ౌ% రైతులపై ఓ చరిత్రాత్మక ప్రకటన చేశారు. "ఈ వారం రోజుల్లోనే అర్హులైన ప్రతి రైతుకు, ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా జమ చేస్తాం. సన్నాలకు బోనస్ కూడా నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పడతాయి" అన్నారు. ఎన్నికల ముందు రైతు వర్గానికి ఈ బంపర్ గిఫ్ట్ అధికార పార్టీ కోసం ఓటర్ల మనస్సులో సానుకూల వాతావరణం సృష్టించనుంది. అంతే కాదు ఇందిరమ్మ ఇళ్ల విషయంలోనూ మంత్రి వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. "ఇళ్లు మంజూరు చేయించడమే కాదు%ౌ% నిర్మాణం పూర్తయ్యే వరకు బాధ్యత నాయకులదే" అంటూ, నెత్తిన నేరుగా బాధ్యతలు వేసిన మాటలు, కార్యకర్తలు ఎన్నికల కంటే ముందే ప్రభుత్వ వాదాన్ని అమలు చేయాలని సంకేతమిచ్చినట్లయింది. ఇదంతా చూస్తే ఇది కేవలం ఓ పర్యటన మాత్రమే కాదు, ఒక ఎన్నికల వ్యూహపు బలమైన మొదటి దశ. ఇందులో నాయకులకు, కార్యకర్తలకు సమగ్ర మార్గదర్శకం ఇచ్చారు మంత్రి పొంగులేటి.



## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**ఇల్లెందు, మహా:** అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరు లను కార్పొరేట్లకు కట్టబెట్ట చూసే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జూన్ 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఇల్లెందు మండలం పోచారం పంచాయతీ లో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం కి పోచారం గ్రామ కమిటీ కార్యదర్శి తుడుం శ్రీను అధ్యక్షత వహించగా న్యూడెమోక్రసీ ఇల్లందు మండల సహాయ కార్యదర్శి మోతిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. జూన్ 17న హైదరాబాదులో జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి రావాలని విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీను,తుడుం శ్రీను,రాజాలు భూక్యా లక్ష్మ, కోటు, మల్సూర్, రాజు, వెంకట్రాం, లక్ష్మ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

**కారేపల్లి, మహా:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కారేపల్లి, మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకలో కేక్ కట్ చేసి, మిఠాయిలును పంపిణీ చేశారు. ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కష్టసుఖాలను తనపై వేసుకుని పరిష్కారం చూపారని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రం లో పాదయాత్ర చేసి పార్టీ కి పునర్జీవం నింపారన్నారు. అంచెలంచెలుగా మచ్చలేని భట్టి రాజకీయ ప్రస్థానం అందరికి గర్వించదగినదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



**రఘు నాథపాలెం,మహా:** పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని వి. వెంకటాయ పాలెం గ్రామంలో సిపిఐ రఘునాధపాలెం మండల మూడవ మహాసభ నిర్వహించారు. మహాసభల సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఐ ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే జానీ మియా ఆవిష్కరించారు. అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జూల వెంకటేశ్వర్లు, లచ్చిరాం అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ కేంద్రాల్లోని మోడీ ప్రభుత్వం మతాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుంది అని ఆయన తెలిపారు. ఈ సభలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరావు,, పగడాల మల్లేష్,సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శి భాగం ప్రసాద్,వన్ టౌన్ కార్యదర్శి వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చివరి సారి పొలం చూసి .. తిరిగిరాలేని లోకాలకు



**తల్లాడ , మహా:** పితృస్మరణకు అంకితం చేసే ఫాదర్స్ డే ఉదయ తండ్రిని శాశ్వతంగా కోల్పోయిన ఒక కుటుంబం కన్నీరుని ఆపలేక ఆగదు. తల్లాడ మండలం ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చల్లా కృష్ణ (60) అనే రైతు అక్కడికక్కడే మృతి చెందారు. ఇది ప్రమాదమే కాదు ఒక కుటుంబాన్ని శోకసంద్రంలోకి నెట్టేసిన విషాద ఘడియ. చల్లా కృష్ణ ప్రతి రోజూ లాగే, తెల్లవారుజామున తన టీవీఎస్ ఎక్సెల్ బైక్‌పై పొలం చూసేందుకు వెళ్లారు. దేవరపల్లి జాతీయ రహదారి వెంబడి కొత్త నారాయణపురం సమీపంలోని తన వ్యవసాయ భూములను పరిశీలించిన తర్వాత ఇంటికి తిరిగి వస్తుండగా, ఎన్టీఆర్ కాలనీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది. బలంగా తలకు గాయమై, ఆయన అక్కడికక్కడే మృతిచెందారు.

## భరత నాట్యం పై మక్కువ పెంచుకోవాలి



**ఖమ్మం సిటీ , మహా:** నేటి చిన్నారులు భరత నా ట్యంపై మక్కువ పెంచు కోవాలి అని త్రీ టౌన్ సిఐ మోహన్ బాబు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంకు చెందిన నటరా జ నృత్యానికేతన్ యాభైవేల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి సిఐ మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. భరత నాట్యం అనేది భారత దేశానికి చెందిన ఒక శాస్త్రీయ నృత్యం, ఇది తమిళనాడు లో ఉద్భవించింది. ఇది దేవాలయంలో నృత్యం గా ప్రారంభమైంది. హిందూ మత పరమైన ఇతి వృత్తాలను భక్తి ని వ్యక్తం పరుస్తుంది. ఇది నాట్య శాస్త్ర అనే పురాతన గ్రంథం ఆధారంగా రూపొందిం చబడింది అని తెలిపారు.

## కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం

**ఇల్లెందు, మహా:** ఇల్లందు ఏరియా నుండి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసులకి ఆదివారం జియం కార్యాలయం లో ఏరియా జియం వి.క్రిష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

# రచ్చబండ నిర్మాణం

**నేలకొండపల్లి, జూన్ 15 మహా:** ఉద్యోగుల సమిష్టి కృషి తో గ్రామంలో రచ్చ బండ నిర్మాణం చేపట్టారు. నేల కొండపల్లి మండలం లోని మంగా పురం తండా లో గతంలో ఉన్న రచ్చ బండ శిధిలావస్థకు చేరటంతో ఉద్యోగుల సమక్షంలో నూతనంగా రచ్చ బండ నిర్మాణం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ఉద్యోగులు కలిసి మర్రి చెట్టు గద్దె (రచ్చబండ) ను నిర్మించారు. మన ఊరు... మన ఉద్యోగస్తులు.. మన కుటుంబాలు అనే భావంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అందులో భాగంగా రూ.1.10 లక్షలతో నూతనంగా నిర్మించిన రచ్చబండ ను ఆదివారం టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు ప్రారంభించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో సమస్యల –పరిష్కారం కొరకు వేదిక ను నిర్మించిన ఉద్యోగులను అభినందించారు.



# డిప్యూటీ సీఎం భట్టి పుట్టిన రోజు వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 15 మహా:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యంలో ఆదివారం జన్మదిన వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, దోసపాటి చంద్రశేఖర్, మీసా ముత్తయ్య, కనమర్లపూడి రమేష్, రాయపూడి రోహిత్, సూరేపల్లి రామారావు, దండా సత్యనారాయణ, రెడ్డిమళ్ల బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ఏన్కూరులో..**

ఏన్కూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని ఆదివారం ఘనంగా జరిపారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క రాష్ట్ర అభివృద్ధితో పాటు ఖమ్మం జిల్లా కోసం మరింత సేవలందించాలని కాంగ్రెస్ శ్రేణులు ఆకాంక్షించారు.



**చింతకానిలో..**

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్రంలోని ప్రసిద్ధ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రద్ధాభక్తులతో కూడిన ఘనోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.



# స్థానిక ఎన్నికలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలి

**కామేపల్లి, మహా:** వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో సిపిఎం పోటీ చేస్తుందని, గెలుపే లక్ష్యంగా సిపిఎం శ్రేణులు కృషి చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్ ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సిపిఎం వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ అధ్యక్షతన జరిగింది. స్థానిక సంస్థలకు ప్రభుత్వాలు సకాలంలో ఎన్నికలు జరపకుండా కాలయాపన చేయడంతో పాలకవర్గాలు లేక ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారని, గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలపై సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా తిరిగి ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు.



# అరకపట్టి...! దుక్కి దున్ని

## కూసుమంచిలో ఏరువాకకు మంత్రి పొంగులేటి శ్రీకారం





**కూసుమంచి, మహా:** పంచె కట్టి.. రుమాలు చుట్టి..కర్ర చేతబట్టి..అరకపట్టి.. దుక్కి దున్ని.. విత్తనాలు పెట్టిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతుగా మారారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా వానాకాలం వ్యవసాయ సీజన్ పంటల సాగును మంత్రి ప్రారంభించారు. కూసుమంచి మండల కేంద్రంలోని లోక్యతండా రోడ్డులో కందుల వెంకన్న రైతు వ్యవసాయ భూమిలో పాలేరు నియోజవర్గం పర్యటనలో భాగంగా ఏరువాక కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి ప్రారంభించారు. అరక పట్టి పొలం దున్నారు. స్థానిక రైతులతో కలిసి భూమి పూజ చేసి, కాడెడ్లు పట్టుకుని నాగలితో స్వయంగా దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.పంటలు సమవృద్ధిగా పండాలని అధిక దిగుబడులతో రైతులకు లాభాలు రావాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో ఉత్సాహం నింపింది. రైతు సోదరులకు, మహిళా కూలీలకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూస్థానిక రైతులతో కలిసి భూమి పూజ చేసి, కాడెడ్లు పట్టుకుని నాగలితో స్వయంగా దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు.పంటలు సమవృద్ధిగా పండాలని అధిక దిగుబడులతో రైతులకు లాభాలు రావాలని గోమాత, భూమాత, ప్రకృతి మాతలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ ఏడాది మంచి వర్షాలు పడి పాడిపంటల ఎగుమతిలో తెలంగాణ దేశంలోనే అగ్ర స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు..పంటలు సమృద్ధిగా పండి అన్నదాతలకు మేలు చేకూరాలని మంత్రి ఆకాంక్షించారు. రైతు దేశానికి వెన్నుముక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకునే వారని ప్రస్తుతం అవి కనుమరుగు అవుతున్నాయని బాధ వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ భూమికి రుణపడి ఉన్నవారమేనని తెలిపారు. రైతన్న పొలంలో విత్తనాలు వేసిన తర్వాత పంట చేతికి వస్తేనే సకల జీవకోటి ఆకలి తీరుతుందన్నారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, ఎన్ని సౌకర్యాలు వచ్చినా వ్యవసాయం విలువ తెలిసినవారు దానిలోనే కొనసాగుతున్నారని తెలిపారు. పుడమి తల్లి పరిరక్షణకు ఉపయోగపడే సేంద్రియ సాగు వైపు అడుగులు వేసి భూమాత ఆశీస్సులు పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, సిడిసి చైర్మన్ యరబ్రోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ రామసహాయం వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, హాఫీజుద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ బారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాలరావు, చెన్ను వెంకటరమణ,బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మంకెన వాసు, రమేష్ రెడ్డి, కొండా మహిపాల్, సేట్రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న డీ.జీ.ఎం పర్సనల్ జీ.వి మోహన్ రావుకు సన్మానం

**ఇల్లెందు ,మహా:** ఇల్లందు ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) గా పనిచేసి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వెళుతున్న జీ.వి మోహన్ రావు ను జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య ఇతర అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి కృష్ణయ్య మాట్లాడుతూ జీ.వి మోహన్ రావు గత నాలుగు సంవత్సరాలుగా ఇల్లందు ఏరియాలో పని చేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. కొత్తగూడెం ఏరియాలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. అలాగే ఎస్ .టి. పి. పి శ్రీరాంపూర్ ఏరియా నుండి ఇల్లందు ఏరియాకు బదిలీపై వచ్చిన డిప్యూటీ జనరల్ పర్సనల్ అజ్మీర తుకారం బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎంరామస్వామి, ఇతరఅధికారులుపాల్గొన్నారు.





# గ్రామదేవతలకు అభిషేకాలు

**కారేపల్లి, మహా:** విత్తనం వేయటానికి దుక్కులు సిద్దం చేసినా వానలు వెనుకబాటు పట్టటంతో రైతులలో ఆదుర్త మొదలైంది. సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని కోరుకుంటూ కారేపల్లి మండలం రొట్టమాకురేవు మహిళలు ఆదివారం గ్రామ దేవతలకు జలాభిషేకాలు, పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో జలబిందలతో ఊరేగింపుగా తరలివచ్చి బొడ్రాయి (నాభి శిల) కు జలాభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం గ్రామంలోనే శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి జలాభిషేకం అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ పంటలు సాగు చేసుకున్నామని వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలను వేడుకున్నట్లు తెలిపారు. చుంచులక్ష్మి, చీమల కౌసల్య, చింత వెంకటమ్మ, ఇరుప గురువమ్మ ,కుంజ రాధమ్మ , ఉడుగు కళావతి, పోదెం చంద్రిక, చింత రాధ పాల్గొన్నారు.

# మార్గదర్శిగా నిలుస్తున్న కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 15 (మహా):** 2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వ్యవసాయం, విద్య మరియు వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.



## "వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్ని అందు కోవచ్చని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు.

## మారుమూల గ్రామాల్లో వెలుగు".

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో (%ఖుతీఎ జూశీఅం%) చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది. ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత, మరియు వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు. "గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు" మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ గిరిజనులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తులసి, రణపాల, వెలగ, ఉసిరి వంటి ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటేందుకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణతో పాటు విద్యార్థులు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నారు. ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం.విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెరిగి, ఆచరణాత్మకంగా ప్రకృతి పరిరక్షణ పట్ల చొరవ పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యభద్రతకు కూడా ఒక శుభ సంకేతంగా నిలుస్తుందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.





## "జాతీయ గుర్తింపు దిశగా జిల్లా"

జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది.ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది. ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది. పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్‌డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు.

## ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సహాయనిధి పథకం సరళతరం చేయాలి

- ప్రైవేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి
- నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- 84మంది లబ్దిదారులకు రూ.32.25లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం, జూన్ 15(మహా ):** అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునేవిధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్దిదారులకు రూ. 32. 25లక్షల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ. 3. 16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి కావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



**కారేపల్లి, మహా:** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మండల ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు సూరబాక ధనమ్మ, కే ఉమావతి లు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి లో జరిగిన ఐద్వా సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు అభము శుభం తెలియని బాలికలపై ప్రేమ పేరుతో లోపరుచుకొని వారి జీవితాలను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం వేశారు. పల్లె, పట్టణం అని కాకుండా ప్రతి చోట మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్ని చట్టాలున్న మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు. బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన భూక్య హరి ని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

## నీట్ ఫలితాల్లో ఖమ్మం డీఎంఏ ప్రభంజనం



**ఖమ్మం సిటీ, మహా:** వైద్య విద్యలో ప్రవేశం కొరకు ఎన్ టి ఏ నిర్వహించిన జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. డీఎంఏ కు చెందిన విద్యార్థిని తూము వెన్నెల జాతియ స్థాయిలో 307వ ర్యాంకు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంకు సాధించి డాక్టర్స్ మెడికల్ అకాడమీ కీర్తి పథకాన్ని జాతీయ స్థాయిలో రెపరెపలాడించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఖమ్మం లోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్లు రాయల సతీష్ బాబు, ఈగ భరణి బాబు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా 307వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంస్థ ప్రారంభించిన దగ్గర నుండి ప్రతి ఏడాది కార్పొరేట్ విద్యతో పోటీపడుతూ ఖమ్మం కేంద్రంగా వేలాది మందిని వైద్యులుగా తీర్చిదిద్దిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ప్రస్తుత ఫలితాల్లో డిఎంఏ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రధానంగా ఓపెన్ క్యాటగిరి లోను తమ విద్యార్థులు సత్తా చాటడం తమ సంస్థ యొక్క ఔన్నత్యాన్ని చాటుతుందన్నారు. ఇంతటి ఘనతను సాధించడానికి కారకులైన ఫ్యాకల్టీకి, విద్యార్థులకు, పేరెంట్స్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో ఇదే స్ఫూర్తితో మరిన్ని ఫలితాలు సాధించి మరింత మంది విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలలను నిజం చేస్తామని వారు హామీ ఇచ్చారు.

### డాక్టర్స్ అకాడమీకి ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 307వ ర్యాంకు ఓపెన్ కేటగిరిలో స్టేట్ 11వ ర్యాంకు

నిన్న విడుదలైన నీట్ ఫలితాలలో ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ దేశస్థాయి ఫలితాలు సాధించింది. రాజధాని మినహా తెలంగాణ రాష్ట్రం మొత్తంలో అత్యధిక మార్కులు 626 మార్కులను తూము వెన్నెల సాధించింది. ద్వితీయ స్థానంలో రిషిక శర్మ 588 మార్కులతోను, ప్రియాంక కు ఎస్. టి కేటగిరిలో ఆలిండియా 171 ర్యాంకు సాధించడమే కాకుండా టి. వెన్నెల– 626, రిషిక శర్మ–588, బి. ప్రియాంక – 521, అతియా తరణమ్–509, ఎ. వర్ష–505, కె. మోక్షిత శరణ్య – 496, షేక్. సమీన మధార్ 496, రేణుశ్రీ 489, యశ్వంత్ 482, అయేషా సమీర–481, సీహెచ్ క్షేత్ర 474, జి. వెన్నెల రెడ్డి–467, కె.వి. నిక్షిత–463, జి. అనుష– 461, షేక్. నూరె వసీమ్ యం. డి. సునైనా–450, వైష్ణవి 451, ఎస్ విఘ్నేన్ రెడ్డి– 444, బి. అక్షయ–443, ఎ. ఇందు 443, లోహిత 440, వి. ఆరూష్ నందన్ – 439, టి. అక్షిత–438, బి.సచీన్ నాయక్ –436, వహిదా 435, టి. నాగచరిత–433, జి. చరణ్ దేష్ 432, హుమామా – 430, వి.నవీన్ కుమార్–427, జి. రిత్విక – 422, బి. వాణి 421, జే షాలిని 421, వీణ–420, (419, బి. రమ్య–417, డి. దర్శిత–416, హట్కర్సాయి కీర్తన– 414, వి. లక్ష్మీ సువర్ణి–413, డి.అంజలి–411, ఎమ్.డి. సైమా అఫ్రోజ్–410, టి. వైష్ణవి–410, కె. శ్రీరామ్ చౌదరీ–408, డి. శ్రుతి–407, శ్రీరామ్ సాయి–405, అంకె. పవన్ కుమార్– 403, ఎస్.మహేష్ కుమార్–402, కె. శ్రీ.చందన– 400 , ఎల్. సిద్ధార్థ–400 మార్కులను సాధించారు.

### విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దిక్సూచి డీఎంఏ..

అలానే 500 మార్కులపైన 6 గురు, 450 పైన 21 మందికి, 400 మార్కుల పైన 62 మందికి మరియు 122 మందికి పైగా గవర్నమెంట్ %వీదీదీ% సీట్లు సాధిస్తున్న ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం. 2024 లో 108 గవర్నమెంట్ ఎంబీబీఎస్ సీట్లు, 2023 లో 95, 2022 లో 75 మందికి ఎంబీబీఎస్ సీట్లు తెచ్చి రాష్ట్రం మొత్తంలో సీట్లు కి కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఏకైక సంస్థ డాక్టర్స్ మెడికల్ అకాడమీ, ఖమ్మం అని మన ప్రాంత వాసులందరూ గర్వంగా అభిప్రాయపడుతున్నారు. ఈ సంధర్భంగా ర్యాంకర్లని ఘనంగా సత్కరించారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సుందరయ్య నగర్‌లో ఆదివారం రాత్రి పోలీసులు పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిని మణుగూరు పోలీస్ స్టేషన్ సీఐ నాగబాబు సారథ్యంలో స్పెషల్ టీం చేపట్టింది. గుప్త సమాచారం ఆధారంగా సుందరయ్య నగర్‌లోని ఓ గదిలో జరుగుతున్న పేకాట స్థావరాన్ని గుర్తించి, అర్ధరాత్రి సమయంలో రెయిడ్ చేశారు. ఈ దాడిలో మొత్తం ఏడుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి నలుగు మొబైల్ ఫోన్లు, మూడు మోటార్ వాహనాలు, సుమారు రూ. 7,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయినవారిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. సీఐ నాగబాబు మాట్లాడుతూ%ొ% "పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు సమాజాన్ని క్షీణింపజేస్తాయి. మణుగూరు పరిధిలో ఎవరు చట్టవ్యతిరేకంగా పేకాట నిర్వహించినా, గాంజా, మద్యం, ఇతర మత్తు పదార్థాల సరఫరాకు పాల్పడ్డా కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ఇలాంటి సమాచారం ముందుగా అందించాలని, దానిపై వెంటనే స్పందిస్తామని అన్నారు.



## రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని కూసుమంచి, గట్టుసింగారం, నాయకన్ గూడెం గ్రామాలలోని రైతువేదిక లలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతునేస్తం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు వ్యవసాయ సలహా, సూచనలు, శిక్షణలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతు వేదిక వేదుకలను అనుసందానిస్తు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందించే కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ పద్దతిలో రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. దీంతోపాటు రైతు భరోసా పథక పైకం రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. సోమవారం సాయంత్రం 4.00 గంటలకు జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అట్టి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం రైతువేదికల నుండి జరుగునని తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
16-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# బస్ షెల్టర్ల నిర్మాణం అభినందనీయం

- భద్రాద్రి యాడ్స్ సంస్థ మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- ఇల్లెందు క్రాస్ రోడ్లో ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించిన బస్సు షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 15 (మహా):** వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవాకార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు, పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని, వీటి నిర్వహణ భాధ్యత గ్రామపంచాయతీలకు, ధికారులకుం టుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణంకోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెలలోనే ఎన్నికల నగారా

**నెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యుల్ వస్తుందన్నా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు**

**కీలక ప్రకటన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**కూసుమంచి, మహా:** ఈ నెలలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు వస్తున్నాయని, అతి కొద్ది రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అవుతుందని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి.... ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి మాటాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందన్నారు. రేపటి కేబినెట్ సమావేశంలో చర్చించక ఎన్నికల తేదీ పై స్పష్టత ఇస్తామని తెల్సి చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తరువాత అతి కొద్ది రోజుల్లోనే అవి పూర్తయిన వెంటనే సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు వస్తాయని మంత్రి ప్రకటించారు. .

## రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం లోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ ప్రెగల్లపాడు రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా గురించి రైతు సోదరులతో మాట్లాడుతారని మంత్రులు తుమ్మల నాగేశ్వరావు తదితరులు కూడా పాల్గొంటారని టేకులపల్లి వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ ప్రకటనలో తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలి



**పాలేరు/తిరుమలాయపాలెం, జూన్15, మహా:** రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా మనమంతా కలిసి పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ అందరికీ ఒకేలా చట్టం ఉండేలా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తయారు చేసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహనీయులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడంతో పాటు ప్రజలకు రాజ్యాంగం ఔన్నత్యాన్ని చెప్పేందుకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని అన్నారు.

## చిలుకూరులో ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**మధిర, మహా:** మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను చిలుకూరు గ్రామ ప్రజలు ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు యువనేత నిడమానూరు వంశీకృష్ణ దంపతులచే ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు కోట వెంకటకృష్ణ, , తదితరులు పాల్గొని భారీ కేకును కట్ చేసి భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం చిలుకూరు తో పాటు పరిసర గ్రామాల ప్రజలు సుమారు 2000 మందికి భారీ అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కటింగ్



**కూసుమంచి,మహా:** మనం ఎక్కువగా పుట్టినరోజు, పెళ్ళి రోజులకు కేక్ కట్ చేస్తాం.. మదర్స్ డే, ఫాదర్స్ డే, లవర్స్ డే ఇతర ఏ వేడుక ఉన్న శుభాకాంక్షలు చెప్పుకుంటాం..
కానీ ఓ ఊరిలో తండ్రితో కేక్ కటింగ్ చేయించి ఫాదర్స్ డే ను ఘనంగా సెలబ్రేట్ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. కేక్ కట్ చేసిన తండ్రి కన్నీళ్ళు పెట్టుకున్నారు. అంతే కాకుండా వాళ్ళ పిల్లలు కూడా తండ్రులతో కేక్ కటింగ్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. ఆ కుమారులపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
16-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## గిరిజన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ,జూన్ 15 మహా :** గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ ప్రశంసించారు. యంబిబిఎస్ పూర్తి చేసిన ఆదివాసి గిరిజన యువతి వంకా సాయి నిహారిక ను ఆదివారం గండుగులపల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. దమ్మపేట మండలం జగ్గారం గ్రామానికి చెందిన వంకా వీరస్వామి ,నాంచారి దంపతులు కష్టపడి ఉన్నత చదువులు చదివించడం పట్ల జారె హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట లోని సురభి మెడికల్ కళాశాలలో డాక్టర్ పట్టా పొందడం గర్వించదగ్గ విషయమని ,పలువురు గిరిజన విద్యార్థుల కు ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు. తహశీల్దార్ కార్యాలయంలో సామాన్య ఉద్యోగ బాద్యతలు నిర్వహిస్తూ తమ పిల్లలను ఉన్నత విద్యలపట్ల శ్రద్ద వహించే విదంగా ప్రోత్సహించిన వీరస్వామికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేటి నుంచే "రైతుభరోసా"

**కూసుమంచి, జూన్ 14, మహా:** తెలంగాణ రాష్ట్రంలో యావత్తు రైతుగానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త ప్రకటించారు. సోమవారం నుంచి రైతు భరోసా మూడవ విడత నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు మంత్రి స్పష్టమైన ప్రకటన చేశారు. వ్యవసాయ సాగు భూమి జీరో నుంచి ఎకరం వరకు సోమవారం, ఎకరం నుంచి రెండు ఎకరాలకు బుధవారం చొప్పున విడతల వారిగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామి నిచ్చారు. కూసుమంచి మండలంలోని లోక్యతండా రోడ్డులో కందుల వెంకన్న వ్యవసాయ క్షేత్రంలో ఏరువాక కార్యక్రమంను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తరువాత అన్ని సంక్షేమ కార్యక్రమాలు తో పాటు రైతు ను రాజు చేయాలనే ఉద్దేశ్యం తో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయిన ఈనాడు ప్రభుత్వం రైతులకు ప్రోత్సాహం ఇస్తుంది రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్ది తో పని చేస్తోందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇబ్బంది లేకుండా సప్లై చేసేందుకు ప్రణాలికలు సిద్ధం చేసిందన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు వారి స్వార్థం కోసం ప్రాజెక్టులు మొదలు పెట్టి వదిలేస్తే వాటిని పూర్తి చేస్తూ సాగు నీటిని అందిస్తామని తెలిపారు. నేను అమితంగా ప్రేమించే పాలేరు నియోజకవర్గ రైతన్నలు ఏర్పాటు చేసుకున్న ఏరువాక సాగు కార్యక్రమంలో అరక పట్టి, దుక్కిదున్ని, రైతులతో కలిసి విత్తనాలు నాటడం సంతోషాన్నిచ్చిందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి ఎకరానికి పెట్టుబడి కోసం 12 వేలు ఇస్తున్నామని, రైతు భరోసా ఇప్పటికే రెండు సార్లు ఇచ్చామని తెలిపారు. నేటి నుంచి రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. కాళేశ్వరం కూలినా కూడా దేశంలో అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మనం మొదటి స్థానంలో ఉన్నామన్నారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తోంది.



# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- వారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా నిధులు జమ
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు మంత్రి



**పాలేరు, జూన్ 15, మహా:** ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. బచ్చోడు గ్రామంలో బచ్చోడు నుండి ఉర్లగొండ డొంక వరకు 3 కోట్ల 15 లక్షలతో, రాజారాం గ్రామంలో రాజారాం నుండి జూపెడ వరకు 2 కోట్ల 42 లక్షలతో నిర్మించనున్న 2.2 కిలోమీటర్ల పొడవు బీటీ రోడ్డు పనులకు, సోలిపురం గ్రామంలో సోలిపురం నుండి హలావత్ తండా వయా దర్గా వరకు కోటి 83 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి సోలిపురం గ్రామంలో ఉన్న హజ్రత్ మన్సూర్ షావలి దర్గాను దర్శించుకొని చాదర్ సమర్పించారు. కాకరవాయి గ్రామంలో పీక్యా తండా నుండి కాకరవాయి వరకు 3 కోట్ల 15 లక్షలతో నిర్మించనున్న 3 కిలో మీటర్ల మేర బీటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బచ్చోడు నుంచి ఉర్లగొండ డొంక వరకు 3.2 కిలో మీటర్ల మేర 3 కోట్ల 15 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 4 రోజులలో పని ప్రారంభించి, ప్రస్తుత సీజన్ ముగిసే లోపు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బచ్చోడు గ్రామంలో ఇప్పటి వరకు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేసామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల ప్రభుత్వం గత పాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని, రాబోయే వారం రోజుల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని అన్నారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్ఇ శ్రీనివాసా చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్ పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలు



**కారేపల్లి, మహా:** రైతులకు వ్యవసాయ సలహా, సూచనలు, శిక్షణలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతుకు వేదుకలను అనుసందానిస్తు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందించే కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బీ.అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం కారేపల్లి లో ఏవో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ పద్దతిలో రాష్ట్రంలో 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. దీంతోపాటు రైతు భరోసా పథక పైకం రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. సోమవారం సాయంత్రం 4.00 గంటలకు జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్‌గా యర్రప్రాటి కృష్ణ నియామకం

**కొత్తగూడెం,జూన్ 15(,మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు. నియమాకపు ఉత్తర్వులు అందుకున్న యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాద్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.